
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 44.6 । కనిష్ఠం 32.4



5

కామారెడ్డి

జిల్లా వార్తలు

ఆదివారం 5 మే 2024

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

సదాశివనగర్, మే 4: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఐఎస్ఆర్‌డీ) ప్రతినిధి అమృత రాజేందర్‌రావు తెలిపారు. శనివారం మండలంలోని కుప్రియాల్‌లో గ్రామ ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిందని ప్రతి ఒక్కరూ తమ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివాజీరావు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ ఎవరి జాగీరో?



- త్రిముఖ పోటీ తప్పదంటున్న మేధావులు
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌ల అభ్యర్థుల మధ్యే పోటీ
- ప్రచారాలకు పదును పెట్టిన అభ్యర్థులు
- అభ్యర్థుల తరపున ఆయా పార్టీ నేతల ప్రచారం
- ప్రచార రంగంలోకి ప్రముఖులు
- ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి, కేసీఆర్‌ల ప్రచారాలు

కామారెడ్డి, మే 4(ఆంధ్రజ్యోతి): జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో పాగ వేయడానికి ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు ప్రముఖంగా పోటీ పడుతున్నారు. దీంతో జహీరాబాద్ ఎవరి జాగీరు అవుతుందో వేచి చూడాలని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు అభ్యర్థి బీబీ పాటిల్ విజయం సాధించారు. బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో అవినీతి రహిత ప్రధాన మంత్రిగా నరేంద్రమోదీ పేరు సంపాదించుకున్నాడని అది తనకు కలిసివచ్చే అంశామని నమ్మి ప్రచారం ముమ్మరం చేస్తున్నాడు. ఈ మధ్య రామమందిర నిర్మాణం, మోదీ చరిష్మ మరోసారి గెలుపు ధీమాపై బీబీ పాటిల్ ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు 2009 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు నుంచి ఎంపీగా గెలుపొందిన సురేష్ షెట్కార్ ఐదు సంవత్సరాలు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులు చేసి ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ అంటే విశ్వాసం ఉండే విధంగా కృషి చేయడంతో మరోసారి సురేష్ షెట్కార్ కాంగ్రెస్ క్యాడర్‌ను నమ్ముకొని ప్రచారం ముమ్మరం చేస్తున్నాడు. ఇక బీఆర్ఎస్ పార్టీ తరపున బరిలో ఉన్న గాలి అనిల్‌కుమార్ కాంగ్రెస్, బీజేపీ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై, మాజీ సీఎం కేసీఆర్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇలా అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఈ సారి త్రిముఖపోటీ నెలకొననుంది.

సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు కలిసివచ్చేనా?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఐదు నెలల్లో ఆ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే తన గెలుపునకు దోహదపడుతాయని మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ ధీమాతో ఉండగా ఆ పార్టీ వర్గాలు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్‌కు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు ఉండడంతో తన గెలుపునకు అనేక విధాల ఉపయోగపడుతుందని విశ్వాసంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. అదేవిధంగా సురేష్ షెట్కార్ లింగాయత్ సామాజిక వర్గానికి చెందిన వాడు కావడం ఆ సామాజిక వర్గం ఓట్లు పార్లమెంట్ పరిధిలో అత్యధికంగా ఉండడం, మైనార్టీ ఓట్లు కలిసి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే సురేష్ షెట్కార్ తరపున ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంత్రి రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు మదన్‌మోహన్ రావు, లక్ష్మీకాంతారావులు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పెద్ద శంకరావుపేటలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభను నిర్వహించారు. వచ్చే వారంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ అధినేత ప్రియాంకా గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిల బహిరంగసభ నిర్వహించనున్నారు.

నమో మంత్రమే బీజేపీకి శ్రీరామ రక్ష

కేంద్రంలో నరేంద్రమోదీ పది సంవత్సరాలు ప్రధాన మంత్రిగా పాలన చేపట్టి అవినీతి రహిత భారత దేశాన్ని ఏర్పాటు చేశాడన్న వాదన ప్రజల్లో బలంగా వినిపించడం, యువత, నిరుద్యోగులు, హిందూ సంస్థలు బీజేపీ వైపు ఉండడంతో గెలుపు తమకు దక్కుతుందని అభ్యర్థి ఎంపీ బీబీ పాటిల్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నాడు. పీఎం సమ్మాన్ యోజన, ఇంటింటి మరుగు దొడ్ల పథకం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, బేటి బచావో, బేటి పడావో, స్వచ్ఛ భారత్ లాంటి 200ల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతో వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిపొందాలని బీజేపీ శ్రేణులు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. అదేవిధంగా గతంతో పోలిస్తే గత 5 సంవత్సరాల కాలంలో లోక్‌సభ పరిధిలో బీజేపీ ఓటు బ్యాంక్ పెరిగింది. అదేవిధంగా పార్లమెంట్ పరిధిలో కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి గెలుపొందారు. ఈ అంశాలన్ని ఎంపీ బీబీ పాటిల్‌కు కలిసివస్తాయని తెలుస్తోంది.

ప్రభుత్వ వ్యతిరేక విధానాలే మా అస్త్రాలు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే తమ అస్త్రాలుగా మలుచుకొని బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ఆ పార్టీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ వైఫల్యాలను, మతపరమైన రాజకీయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనను, కరెంటు కోతలు, ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం, జిల్లాల రద్దు, రైతులకు రుణ మాఫీ చేయకపోవడం, బోనస్ ఇవ్వకపోవడం వంటి అంశాలను బీఆర్ఎస్ పార్టీ ప్రచార అస్త్రాలుగా వాడుకొని ముందుకు సాగుతోంది. గాలి అనిల్‌కుమార్ తరపున ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, సురేందర్, హన్మంత్‌షిండేలు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ సైతం ఈనెల 7న కామారెడ్డిలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు.

జిల్లాలో ఓట్ ఫ్రం హోం ఓటింగ్



బిచ్కుందలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న దివ్యాంగురాలు

కామారెడ్డి టౌన్, మే 4: జిల్లాలో ఓట్ ఫ్రం హోంలో భాగంగా శనివారం ఇంటింటికీ వెళ్లి ఎన్నికల సిబ్బంది ఈసీఐ నిబంధనలకనుగుణంగా ఓటింగ్ కంపార్ట్‌మెంట్‌లు ఏర్పాటు చేసి వృద్ధులు, దివ్యాంగ ఓటర్ల నుంచి ఓట్లు వేయించారని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గంలో 114 మంది వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఉండగా మూడు రూట్లుగా విభజించామని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసెడింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్, ఒక పోలీస్, వీడియోగ్రాఫర్‌తో కూడిన బృందం ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటింగ్ ప్రక్రియను వీడియో చిత్రీకరించిందని తెలిపారు. బృందం ముందుగా టెక్రియాల్ రాము అనే వికలాంగుడు, వృద్ధులైన క్యాతం లక్ష్మవ్వ, గడ్డమీది లక్ష్మవ్వలతో ఓటు వేయించారు. అనంతరం పట్టణంలో పక్షవాతంతో బాధపడుతున్న కాకతీయ నగర్‌కు చెందిన పండరి చారి, లేవలేని స్థితిలో ఉన్న శ్రీరాంనగర్ కాలనీకి చెందిన పెద్ద మనిషి నడిపి గంగారాం, విద్యానగర్‌కు చెందిన వికలాంగుడు ప్రశాంత్ కుమార్, అశోక్‌నగర్‌కు చెందిన వికలాంగురాలు వనజా రాణి తదితరులు ఇంటివద్దే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలో 85, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో 140 మంది ఓటు వేసేందుకు ఫారం-12 సమర్పించగా హోం ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

పెద్ద కొడప్‌గల్: జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామంలో ముగ్గురు ఓటర్లు తమ ఓటు హక్కును ఇంటివద్దే వినియోగించుకున్నారు. జుక్కల్ నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు హోం ఓటింగ్ కోసం ఏర్పాట్లు చేయగా అధికారులు పోలింగ్ కేంద్రానికి రాని వారిని గుర్తించి ఓటు హక్కును కల్పించడంతో ఓటర్లు ఓటు వేశారు.

బిచ్కుంద: 85 బిచ్కుంద మండలంలో పోలింగ్ బూత్‌లకు రాలేని పరిస్థితుల్లో ఉన్న 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, పూర్తిస్థాయిలో అంగవైకల్యం కలిగిన వికలాంగులు బిచ్కుంద మండలంలో 22 మంది ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు ఓటుహక్కు వినియోగించుకున్నారు.



కామారెడ్డిలో..

ప్రియాంక గాంధీ సభ వాయిదా

- కామారెడ్డి జిల్లా రద్దు అనేది అబద్ధపు ప్రచారం
- మాజీ ఎమ్మెల్యే తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు
- ఎట్టి పరిస్థితుల్లో జిల్లా రద్దు కాదు
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ



మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ

కామారెడ్డి టౌన్, మే 4: ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డిల సభ అనివార్య కారణాల వల్ల ఈనెల 6న కాకుండా 9 లేదా 10వ తేదీకి వాయిదా పడిందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ తెలిపారు. శనివారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉంటుందని అన్నారు. రుణమాఫీ చేయలేదని, కామారెడ్డి జిల్లాను రద్దు చేయబోతున్నామని సిగ్గు లేకుండా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ప్రెస్‌మీట్ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. తాను బతికున్నంత కాలం కామారెడ్డి జిల్లాగా ఉంటుందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిలేక జిల్లా రద్దు చేస్తారు, రైతు రుణమాఫీ రద్దు చేయడం లేదని చౌకబారు మాటలు చెప్పి ప్రజల వద్దకు పోవాలని చూస్తున్నారని అన్నారు. ఆగస్టు 15 వరకు 2లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభలో వాగ్దానం చేశారని అన్నారు. కళాశాల భూములు అమ్ముకున్న వాళ్లు ఎమ్మెల్సీ టికెట్ అమ్ముకున్న అవి నీతి పరుడు ఈరోజు అవినీతి గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఆర్టీసీ లాభాల్లో ఉంది గాని నష్టాల్లో లేదు. ఆర్టీసీలో మహిళల రవాణాచార్జీ ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ పది సంవత్సరాల్లో విడతల వారీగా చేసిన రుణమాఫీ మిత్తీలకు కూడా సరిపోలేదని అన్నారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధర పెట్టి గత ప్రభుత్వం కొనలేకపోయిందని ఎందరో రైతులు కుప్పలపైనే ప్రాణాలు వదిలారని అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరెంటు కోతలలేకుండా రైతులకు విద్యుత్ అందించాలని అన్నారని తెలిపారు.

జిల్లాలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

కామారెడ్డి టౌన్, మే 4: జిల్లాలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. శనివారం పాల్వంచ మండలం ఎల్పుగొండలో 45.9, బాన్సువాడ మండలం కోల్లూర్‌లో 45.6, రామారెడ్డి 45.3, బిచ్కుంద 45.1, డోంగ్లీ 44.7, దోమకొండ 44.6, పిట్లం 44.6, భిక్కనూర్ 44.4, హసన్‌పల్లి 44.4, పుల్కల్ 44.1, ముక్దుంపూర్ 44.1, పెద్దకొడప్‌గల్ 44.1, లింగంపేట 44.0, మాచాపూర్ 44.0, సోమూర్ 43.8, నస్రూల్లాబాద్ 43.8, పాతరాజంపేట 43.8, బీర్కూర్ 43.7,మేనూర్ 43.5,బోమ్మన్‌దేవాయిపల్లి 43.2,జుక్కల్ 43.1,సదాశివనగర్ 43.1,గాంధారి 43.0,బీబీపేట 42.9,ఆర్గొండ 42.8, కామారెడ్డి 40.6 డిగ్రీల ఉష్ణోగ్రతల నమోదవుతున్నాయి.

ధాన్యం సేకరణ ముమ్మరం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి టౌన్, మే 4: వచ్చే మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ధాన్యం సేకరణను ముమ్మరం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని మార్కెట్ కమిటీలో, రామేశ్వర్‌పల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను, క్యాసంపల్లి ఓంసాయి వేంకటేశ్వర రైస్‌మిల్లును, ఉగ్రవాయిలో గురురాఘవేంద్ర రైస్‌మిల్లును తనిఖీ చేసి నిర్వాహకులకు, రైస్‌మిల్లు యజమానులకు, లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లకు, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు పడనున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, రాత్రి పొద్దుపోయాక కూడా ధాన్యాన్ని కొనుగోలు చేసి ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డి మార్కెట్ కమిటీలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ చంద్రశేఖర్

పెద్ద కొడప్‌గల్, మే 4: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించడం జరుగుతుందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, రైతులు తాము పండించిన పంటలను దళారులకు అమ్మకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి అమ్ముకోవాలని సూచించారు. రైతులు తాము పండించిన పంటలను నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో జొన్న కొనుగోలు కేంద్రాలు పిట్లం, తిమ్మానగర్, పెద్ద కొడప్‌గల్, జుక్కల్, గాంధారి, బిచ్కుంద మండలాల్లో ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 25వేల క్వింటాళ్ల జొన్నలు కొనుగోలు చేశామన్నారు. అనంతరం జుక్కల్ మండల కేంద్రంలో జొన్నలు నిల్వ చేయడానికి ఏర్పాటు చేసిన గోదాంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్‌ఫెడ్ మేనేజర్ రంజిత్ రెడ్డి, పెద్ద కొడప్‌గల్ సహకార సంఘం సీఈవో సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జొన్న కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న చంద్రశేఖర్

మేట్ వ్యవహార శైలిపై ఎంపీడీవో విచారణ

బీర్కూర్, మే 4: బీర్కూర్ సీనియర్ మేట్ నాగరాజును వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉపాధి కూలీలు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపట్టారు. ఇదిలా ఉండగా శనివారం ఎంపీడీవో భారతి బీర్కూర్ గ్రామ శివారులో ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లారు. నాగరాజు వ్యవహార శైలిపై విచారణ చేపట్టారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు. సీనియర్ మేట్ నాగరాజు కూలీలను బెదిరించడంతో పాటు తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని కూలీలు ఎంపీడీవోతో పేర్కొన్నారు. పని ప్రదేశంలో ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. తాగునీరు దొరక్కా, నీడ లేక కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, నీడ కోసం టెంట్ సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కూలీల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, తన ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నాడని తెలిపారు.

మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన

ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలి

- ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్‌జీ తివారి

కామారెడ్డి టౌన్, మే 4: మైక్రో అబ్జర్వర్లు పోలింగ్‌కు సంబంధించిన ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్‌జీ తివారీ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాక్‌పోల్, తదనంతరం చేపట్టే పోలింగ్ ప్రక్రియలు నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్‌మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. ఎక్కడైన సాంకేతిక లోపాల వల్ల ఈవీఎంలు పనిచేయకపోతే వాటి స్థానంలో వేరే ఈవీఎంలను ఎలా అమరుస్తున్నారనేది పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిస్తున్న విధులను గమనించాలని, టెండర్, చాలెంజ్ ఓటింగ్‌లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తు, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని తెలిపారు. ఉయదం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్ర ఆరు గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందిస్తున్న శిక్షణ తరగతుల్లో సూచించిన అంశాలను చక్కగా అర్థం చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ఎలా సాగుతున్నదని గమనించడమే మైక్రో అబ్జర్వర్ల పాత్ర అని అన్నారు. జిల్లాలో రిజర్వు సిబ్బందితో కలుపుకొని 99 మంది మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇస్తున్నామని, అర్థం చేసుకొని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా నిశితంగా పరిశీలించాలని ఏదైన సంఘటన జరిగితే మీ నివేదికలు కీలకమని తెలిపారు. కాబట్టి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని, ఎక్కడ జోక్యం చేసుకోరాదని తెలిపారు. తమకు కేటాయించిన లోకేషన్‌లలో 2, 3 పోలింగ్ బూత్‌లు ఉన్నా ఆయా కేంద్రాల్లో విద్యుత్, మంచి నీరు, పర్నిచర్, వీల్‌చైర్, రాంపు వంటి మౌలిక వసతులు ఉన్నాయా లేదా గమనించాలన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి వరదారెడ్డి, రాజారాం, రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్‌జీ తివారి

కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవీపేట, మే 4: కాంగ్రెస్ పాలనతోనే అభివృద్ధి సాధ్యమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాళేశ్వర్, బినోలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రాష్ట్రంలో భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, విశ్వవిద్యాలయాలు, మెడికల్ కళాశాలలతో పాటు నిరుపేదలందరికీ పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో ధరలు విపరీతంగా పెరిపోయాయని పేర్కొన్నారు. గత ఏప్రిల్ ఒక్క మాసంలోనే దేశంలో 2లక్షల కోట్ల రూపాయలను జీఎస్టీ రూపంలో వసూలు చేసిందని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఎంపీపీ సంగెం శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మానికేశ్వర్ రావు, మహిపాల్ రెడ్డి, రాంచందర్, విజయ్, బుచ్చన్న, నర్సింగ రావు, ప్రవీణ్ తదితరులున్నారు.



మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

'కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయం'

బోధన్‌రూరల్,మే4: తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగానే దేశంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదినారాయణ అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని వివిధ వార్డులలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తుందని అలాగే కేంద్రంలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయన్నారు. నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దాము, తలారి నవీన్, గ్యాస్ ఆదినారాయణలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో క్లోరోఫాం ముఠా

● పెద్దమల్లారెడ్డిలో పట్టుకున్న సీసీఎస్ పోలీసులు?

భిక్కనూరు, మే 4: పక్కా సమాచారం మేరకు కల్తీకల్లులో ఉపయోగించే క్లోరోఫాం విక్రయించే ముఠాను సీసీఎస్ పోలీసులు భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డిలో శుక్రవారం పట్టుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం గాంధారికి చెందిన క్లోరోఫాం విక్రయించే ముఠా పెద్దమల్లారెడ్డిలో ఒకరికి విక్రయించేందుకు శుక్రవారం అర్ధరాత్రి రాగా పక్కా సమాచారం మేరకు సీసీఎస్ పోలీసులు దాడి చేసి ముఠా సభ్యులను పట్టుకుని వారి వద్ద నుండి రూ.2.5లక్షల నిషేధిత క్లోరోఫాంను సాధీనం చేసుకుని వారిని భిక్కనూరు పోలీసులకు అప్పగించారు. కాగా క్లోరోఫాం విక్రయిస్తు పట్టుబడిన వారితో పాటుగా ఇంకెవరెవరు ఉన్నారో భిక్కనూరు పోలీసులు కూపీ లాగుతున్నట్లు సమాచారం. కాగా భిక్కనూరు మండలంలో కల్తీ కాటుకు చాలామంది బలవుతున్నారు. ఇదివరకే ఆంధ్రజ్యోతిలో జోరుగా కల్తీకల్లు అనే శీర్షికను సైతం ప్రచురించిన విషయం విధితమే.



విరాళాలు అందజేస్తున్న భక్తులు, గ్రామస్థులు



తొర్లికొండ ఆలయంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

జక్రాన్‌పల్లి, మే 4: మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉత్సవాలను భక్తులు, గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శనివారం తెల్లవారు జాము నుంచి భక్తులు కొండపై చేరుకొని స్వామివారి పల్లకిని కొండ చుట్టు ప్రదక్షిణ చేయించారు. అనంతరం ఆలయంలో భక్తులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద భక్తుల కోసం అన్నదానం నిర్వహించారు. కొండపై నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు, గ్రామస్థులు విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వీడీసీసభ్యులు భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో 10వేల ఇళ్లు కట్టించే బాధ్యత నాదే : ఆర్మూర్ ఎమ్మెల్యే

నందిపేట, మే4: ఆర్మూర్ నియోజకవర్గంలో అర్హులైన వారికి 10వేల ఇండ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తనదేనని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి అన్నారు. శనివారం నందిపేట మండలంలోని చౌడమ్మ కొండూర్, ఉమ్మెడ గ్రామాల్లో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలతో ముచ్చట్టించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉన్నందున నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులుగా మళ్లీ దర్మపురి అర్విందే గెలవాలని, అయితేనే కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు మంజూరు చేయిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. అందుకోసం ప్రతీ ఒక్కరు కమలం పువ్వుకే ఓటు వేసి మోదీని మూడవసారి ప్రధాన మంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. తనను ఆర్మూర్ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తానని రాకేష్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, నాయకులు చేస్తున్న మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని, వారికి దీటుగా సమాధానం చెప్పాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సూచించారు. ఈ ఎన్నికల ప్రచారంలో బీజేపీ సీనియర్ నాయకులు కోటపాటి నర్సింహ నాయుడు, కంచెట్టి గంగాధర్, మండల పార్టీ అధ్యక్షులు భూతం సాయరెడ్డి, ఎంపిటీసీసభ్యులు ధాత్రిక రాజు, ఎలిగేటి రాజు తధితరులు ఉన్నారు.



చౌడమ్మ కొండూర్‌లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏర్గట్ల మైనార్టీ సంఘ సభ్యులు

ఏర్గట్ల, మే 4: మండల కేంద్రానికి చెందిన మైనార్టీ సంఘ సభ్యులు శనివారం బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండలాధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బద్ధం లింగారెడ్డి, ముస్కు మోహన్, ఓర్సు రాములు, మునీర్, రేండ్ల రాజారెడ్డి, బెజ్జారపు బాను కార్యకర్తలు పాల్గొన్నారు.

'అర్వింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి'

ఏర్గట్ల, మే 4: బీజేపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను భారీ మెజార్టితో గెలిపించాలని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలేటి మల్లికార్జున్ రెడ్డి కోరారు. శనివారం మండలంలోని తాళ్ళరాంపూర్, తొర్తి గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ కేంద్రంలో మోదీని, నిజామాబాద్‌లో అర్వింద్‌కు ఓటు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోకల నర్సయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'మరోసారి బీజేపీని గెలిపించండి'

ఆర్మూర్ రూరల్, మే4: రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి మరోసారి కేంద్రంలో బీజేపీని గెలిపించాలని బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం రాత్రి ఆలూర్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. గత పదేళ్ళలో అవినీతి రహిత పాలన అందించిన నరేంద్రమోదీని మరోసారి ప్రధాని కావల్సిన అవసరం ఉందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పసుపుబోర్డు మంజూరు చేయించామన్నారు. అదే విధంగా ఆర్మూర్‌లో మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలను చేపట్టామని అన్నారు. నిజామాబాద్ జిల్లా మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీనే గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యంకాని ఆరు గ్యారంటీ పథకాల పేరిట ప్రజలను మోసగిస్తుందని విమర్శించారు. ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మనప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎంపీగా ధర్మపురి అర్వింద్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు చేసిందేమిలేదని, బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు విజయభారతిరెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సేల్స్ ట్యాక్స్ ఆఫీసర్‌లమంటూ.. అక్రమ వసూళ్లు

● కామారెడ్డి జిల్లాలో నలుగురు విలేకరుల అరెస్టు

సదాశివనగర్, మే 4 : సేల్స్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులం అంటూ అక్రమ వసూళ్లకు పాల్పడిన నలుగురు విలేకరులను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పెర్కిట్ గ్రామానికి చెందిన నిఖిల్ ఈనెల 2న అర్ధరాత్రి హైదరాబాద్ నుంచి పెర్కిట్‌కు అశోక్ లైలాండ్ వాహనంలో గూడ్స్ సామాను తీసుకుని వెళ్తున్నాడు. అతని వాహనం కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మల్లుపేట వద్దకు రాగానే ఎన్‌హెచ్ 44 పై గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు కారులో వచ్చి అతని వాహనాన్ని ఆపారు. తాము సేల్స్ టాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులమని, వాహనంలో గూడ్స్ డాక్యుమెంట్స్ చూపించాలని అడిగారు. ఆ తర్వాత రూ.25వేలు డిమాండ్ చేశారు. అడిగిన డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరించి అతని వద్ద ఉన్న రూ.3 వేల నగదును బలవంతంగా లాక్కున్నారు. ఈ ఘటనపై నిఖిల్ సదాశివనగర్ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వగా.. శనివారం నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఒక కారు, ఆరు మొబైల్స్, నగదు సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో కామారెడ్డి పట్టణంలోని శ్రీరాంనగర్‌కాలనీకి చెందిన చెన్నమగారి మహేష్‌గౌడ్ (విజన్ ఆంధ్ర రిపోర్టర్), పాల్వంచ గ్రామానికి చెందిన కమ్మరి దత్తాద్రి (24 ప్రెస్), రాజంపేటకు చెందిన బత్తుల రాజేందర్ (న్యూస్‌బూమ్), తాడ్వాయి మండలం నందివాడ గ్రామానికి చెందిన వెల్పుగొండ ప్రశాంత్ (ఎంఆర్ బూమ్ రిపోర్టర్) ఉన్నట్టు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ వివరించారు. కాగా.. కేసును ఛేదించిన సదాశివనగర్ సీఐ సంతోష్ కుమార్, ఎస్సై రాజు, ఏఎస్సై సాగర్, హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ, సిబ్బంది హమీద్, రాజారెడ్డిలను కామారెడ్డి ఎస్పీ సింధూశర్మ అభినందించారు.

ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలి

● ఎన్‌సీడీసీఎల్ సంస్థ ఎస్ఈ రవీందర్



బోధన్‌లో భద్రత వారోత్సవాలలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,మే4: మండు వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని ఎన్‌సీడీసీఎల్ సంస్థ ఎస్ఈ రవీందర్, డీఈ వెంకట రమణ, ముక్తార్ హైమద్‌లు అన్నారు. శనివారం బోధన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్‌ను క్రమ పద్ధతిలో ఎలా ఉపయోగించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. సంస్థలో పని చేసే ఉద్యోగులు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పలు సూచనలు చేశారు. సబ్ స్టేషన్‌లలో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రజలను అసౌకర్యానికి గురి చేయకుండా రైతులకు ఉపయోగించే పంపు మోటార్ల విషయంలో జాగ్రత్తలు, విద్యుత్‌ను ఎలా పొదుపుగా వాడాలి అనే అంశంపై ఉద్యోగులు, ప్రజలకు అవగాహన కల్పించారు. విధి నిర్వహణలో సిబ్బంది భద్రత, బాధ్యతయుతంగా మెలగాలని పేర్కొన్నారు. కళాకారుల బృందం చేసిన పాటలు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఏడీఈలు బెనర్జీ, రవి కుమార్, ఏఈలు నాయిని కృష్ణ, ఆనంద్, కళ్యాణ్, మిథున్, నర్సారెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, సబ్ ఇంజనీర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను ఓడించండి

● సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వెంకట్రామయ్య



మాట్లాడుతున్న వేములపల్లి వెంకట్రామయ్య

పెద్దబజార్, మే 4: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను ఓడించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకట్రామయ్య పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని కోటగల్లిలో గల ఎన్ఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాద పాసిస్టు ప్రజా వ్యతిరేక బీజేపీ నరేంద్రమోదీని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నరేంద్ర మోదీ ఆర్ఎస్ఎస్ జెండాను అమలు చేస్తూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు దాసు, వేల్పూర్ భూమయ్య, గౌతం, సాయిబాబా, ఖాజామొయినొద్దీన్, సాయిరెడ్డి, శివకుమార్, పరుచూరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో భక్తుల పూజలు



టీటీడీలో అన్నదాన నిర్వహణ కోసం విరాళం అందిస్తున్న దృశ్యం

బీర్కూర్, మే 4: మండలంలోని తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానంలో కొలువు దీరిన కలియువ దైవం వేంకటేశ్వరస్వామి వారిని శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకు న్నారు. శ్రీవారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమ ంలో భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో విరాళాలు అందజేశారు. వీరభద్రరావు అనే భక్తు డు 15వేల విరాళం ఆలయ పూజారి నందు పంతులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అప్పారావు, రాంబాబు, నరస రాజు, సత్యనారాయణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి'

కామారెడ్డి టౌన్, మే 4: దేశంలో 2.68 కోట్ల దివ్యాంగులు ఉన్నారు. కానీ మాకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిప్ప దుర్గప్రసాద్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 2.28శాతం మంది మేము ఉన్నామని అయినా చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోవ డం వ్యవస్థ వైఫల్యమేనని అన్నారు. ఎన్నికలపై ఏ విధమైన ప్రభావం చూపలేని వర్గంగానే దివ్యాంగులను రాజకీయ పార్టీలు పరిగణిస్తున్నా యని తెలిపారు. కనీసం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కూడా నిర్లక్ష్యం తగదని అన్నారు.

సాంపల్లిలో ఘనంగా చౌడమ్మ ఆలమ వార్షికోత్సవం

డిచ్‌పల్లి, మే 4: మండలంలోని సాంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన చౌడమ్మ ఆలయ మొదటి వార్షికోత్సవ ఉత్సవాలను యాదవ సంఘం సభ్యులు ఘనంగా శనివారం నిర్వహించారు. గ్రామంలో యాదవ సంఘం కుటుంబాలు ఇంటికో బోనం తీసి ఊరేగిం పుగా తీసుకొచ్చి అమ్మవారి సమర్పించారు. అనంతరం చౌడమ్మతల్లికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఒగ్గుకళాకారులు పాటాలతో ఆకట్టుకున్నారు.

బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామాలెన్నో..

● ఇబ్బందులకు గురవుతున్న మెండోరలోని గ్రామాల ప్రజలు ● పట్టించుకోని అధికారులు



మెండోర మండలంలో నాడు బస్సు(ఫైల్)

మెండోర, మే4: రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు హామీలలో ఒకటి 'మహాలక్ష్మీ' పథకం అమలు చేసి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం తెచ్చింది కానీ మెండోర మండల ప్రజలకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి దూరంగా ఉన్నారు. మండలంలో రోడ్లు బాగా ఉన్నాయి. గతంలో ఆర్టీసీ సౌకర్యం ఉన్నది కానీ కొన్ని కారణాలతో ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు కల్పించడంలో అధికారులు కానీ గ్రామపెద్దలు కానీ గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకులు పట్టించుకోక పోవడంతో బస్సుసౌకర్యాన్ని పునరుద్ధరించ లేకపోయారని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండల పరిధిలోని మెండోర, కోడిచర్ల, సావెల్ గ్రామాల ప్రజలకు నాడు ఆర్మూర్ నుంచి ఉదయం రాత్రి వరకు ఐదు, ఆరు ట్రిప్పుల బస్సు సౌకర్యం ఉండేది. దినదినాన బస్సుట్రిప్పులుతగ్గిస్తూ నేడుమూడు గ్రామాలకు బస్సు సౌకర్యం లేకుండా పోయింది. చాకిర్యాల్, సోన్‌పేట్, వెల్కటూర్ గ్రామాల ప్రజలకు నేటికి బస్సు సౌకర్యం లేకపోవడంతో వ్యాపారస్తులు,విద్యార్థులు బస్సుసౌకర్యానికి దూరమవుతున్నారు. అంతేగా కుండా బస్సు సౌకర్యాలు లేకుండా ఆటోలో ప్రయాణికులు ప్రయణిస్తున్నప్పుడు నాడు మెండోర గ్రామశివారులో బావిలో ఆటోబోల్తా పడ్డ ఘటనలో 11మంది ప్రాణాలు కోల్పోయిన కూడా ఆర్టీసీ అధికారులకు మెండోర మండల ప్రజల పైన కొద్దిగా అయిన కనికారం లేకుండా పోయిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉత్తర తెలంగాణ జిల్లాల సంప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నాటి నుంచి నేటి వరకు కూడా బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రాజెక్టు అందాలను తిలకించడానికి వచ్చే పర్యాటకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటు బస్సులు లేక అటు గ్రామాల్లో బస్టాండ్‌లు లేక దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఎండల్లో నిలబడి ప్రైవేటు వాహనాల కోసం ఎదురుచూస్తున్నా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం 'మహాలక్ష్మీ' పథకం తీసుకొచ్చి మురిసిపోవడంతో తప్ప దాన్ని మండలంలో పలు గ్రామాలకు ఉపయోగించుకోలేక పోతున్నారని మహిళలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు గ్రామపెద్దలు, గ్రామాల్లో ఉన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పందించి గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలని గ్రామస్థులు విద్యార్థులు, యువకులు కోరుతున్నారు.

బస్సును పునరుద్ధరించాలి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని చాలా సంతోష పడ్డాం. కానీ మాగ్రామాలకు ఆర్టీసీ ఎర్ర బస్సు సౌకర్యం లేదు. ఉచిత బస్సు సౌకర్యం తమకు ఉపయోగ పడంలేదు. అధికారులు కానీ గ్రామపెద్దలు గాని పట్టించుకోని బస్సు పునరుద్ధరణ చేస్తే ఉపయోగముంటుంది.

- కమ్మరి పద్మ, మెండోర

ఆర్మూర్ నుంచి సావెల్ వరకు బస్సు వేయాలి



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే మా గ్రామానికి బస్సు వెస్తే మహిళలు ఉచిత ప్రయాణం చేసి వారు సంతోషపడేవారు కానీ వారు ఉచిత బస్సు ప్రయాణానికి దూరంగా ఉన్నారు. పాఠశాలలు ఉన్నప్పుడే బస్సు వస్తుంది అధికారులు స్పందించి ఆర్మూర్ నుంచి సావెల్ వరకు బస్సు పునరుద్ధరించాలని కోరుతున్నాము.

- గుర్రం శ్రీనివాస్, మెండోర

నగరంలో పట్టపగలు దొంగతనం

నిజామాబాద్ అర్బన్, మే 4: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం పట్టపగలే ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. నగరంలోని వినాయక్‌నగర్ ప్రాంతంలోగల వంద ఫీట్ల రోడ్‌లో తుల్జాభవాని ఆలయానికి సమీపంలో ఉన్న పోస్టల్ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న మధుమోహన్ నివాసంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. మధ్యా హ్నం తన భార్యతో కలిసి మధుమోహన్ బయటకు వెళ్లగా ఆయన తిరిగి వచ్చేంతలోపు దొంగలు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. 5 తులాల బంగారం, 2కిలోల వెండిని దొంగలు ఎత్తుకెళ్లారు. బయటకు వెళ్లి వచ్చిన మధుమోహన్ ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో ఆయన పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న నాల్గవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

● చోరీకి గురైన ఆటో లభ్యం

నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్‌లో చోరీకి గురైన ఆటోను పోలీసులు వెళ్లి స్వాధీనం చేసుకున్నారు. టీఎస్16యుబి7808 గల ఆటో దొంగతనానికి గురైంది. దీంతో స్థానికులు డయల్ 100కు ఫోన్ చేశారు. ఆటో బైపాస్ రోడ్‌లో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు ఆటో దొంగిలించిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.



ఇంట్లో చిందరవందరగా పడి ఉన్న వస్తువులు

వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

● ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి : ఎంపీపీ రజిని

రెంజల్,మే4: ఎండలు తీవ్రతరం అవ్వడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు అందుబాటులో ఉండి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలని ఎంపీపీ రజిని కిషోర్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రజిని కిషోర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలలో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండి ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచి అందించాలని, పని ప్రదేశాలలో టెంట్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ రజిని అన్నారు. ఉపాధి హామీలో పనులు చేపట్టకుండానే హాజరు వేసి పార్టీ మీటింగ్‌లకు పంపుతున్నారని నీలా ఎంపీటీసీ స్వప్న సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి హామీ పనులను ఆపి పార్టీ మీటింగ్‌లకు పంపించడం ఏమిటని, ఉపాధి హామీ పనులు చేపట్టే ఫీల్డ్ అసిస్టెంట్లు ఎలా పంపిస్తారని, పార్టీ మీటింగ్‌కు వెళ్లే వారికి హాజరు సరికాదని ఇలాంటి పనులు చేపట్టే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. వీరన్నగుట్ట గ్రామంలో ఏడు గ్రూప్‌లకు సంబంధించి స్త్రీనిధి రుణాలు అందడం లేదని పలుమార్లు సీఏలకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదని వీరన్నగుట్ట ఎంపీటీసీ లత ఏపీఎం చిన్నయ్యను నిలదీశారు. గత కొన్ని నెలలుగా గ్రామంలో స్త్రీనిధి రుణాలను సంఘాలకు అందించడం లేదని, ఇతర గ్రామాలను రుణాలను ఎలా అందిస్తారు, వీరన్నగుట్ట గ్రామంలో ఎందుకు అందించారని ఏపీఎంను నిలదీశారు. నీలా గ్రామంలో 2.30లక్షల సంఘం నిధులు ఆడిట్ చేయించిన కూడా రికవరీ చేయలేదని సీఏను విధుల నుండి తొలగించి గ్రూప్‌కు సంబంధించిన 2.30లక్షల లెక్క తేల్చాలని నీలా ఎంపీటీసీ స్వప్న ఏపీఎంను కోరారు. పలుమార్లు ఏపీఎం దృష్టికి తీసుకువచ్చిన కూడా సంఘం నిధులు లెక్క చెప్పకుండానే సమాచారం దాట వేస్తున్నారని సభ దృష్టికి తెచ్చారు. వీరన్నగుట్ట పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, మన ఊరు, మన బడిపథకం ద్వారా గ్రామంలోని పాఠశాలను ఎంపిక చేస్తే నేటి వరకు పనులు చేపట్టింది లేదని ఎంఈవో గణేష్‌రావును ఎంపీటీసీ లత నిలదీశారు. పాఠశాల ప్రహరిగోడ తొలగించి పనులు ప్రారంభించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మండలంలో జీరో బిల్లులు ఎన్ని వచ్చాయో వాటి వివరాలు తెలుపాలని ఎంపీపీ ట్రాన్స్‌కో ఏఈ రాజలింగంను కోరగా మండలంలో ఇప్పటి వరకు 5399 మంది లబ్దిదారులకు జీరో బిల్లులు వచ్చాయని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువరావాలని, లేదా మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రంలో ఫిర్యాదులు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాడ్‌బిలోలిలోని గ్రామంలోని ఇందిరమ్మ కాలనీకి మిషన్ భగీరథ నీరు అందడం లేదని నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని తాడ్‌బిలోలి ఎంపీటీసీ లక్ష్మి ఏఈ గబ్బర్‌సింగ్‌ను ప్రశ్నించారు. త్వరలోనే వాటి సమస్యను పరిష్కరిస్తామని సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ విజయ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ డీఈ మున్నీ నాయక్, ఎంఈవో గణేశ్‌రావు, ఎంపీటీసీ సభ్యులు రుక్మిణి, లక్ష్మి, లత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రజిని కిషోర్

బిల్లుల కోసం కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తా

- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి



బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం

బాన్సువాడటౌన్ / బాన్సువాడ , మే 4: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బాన్సువాడ నియోజకవర్గంలో పేదలకు 11వేల డబుల్ ఇళ్లను మంజూరు చేశామని, వాటి బిల్లుల కోసం జిల్లా కలెక్టరేట్ ముందు కుటుంబంతో సహా ధర్నా చేపడతానని మాజీ స్పీకర్ , ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బకాయి బిల్లులు చెల్లించకపోతే ఎంతవరకైనా వెళ్తానన్నారు. పేదల కోసం మంజూరు చేసిన ఇళ్ల బిల్లులను ప్రభుత్వం ఆపివేయడం భావ్యం కాదన్నారు. మోసపూరిత వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయిందని , ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పోచారం భాస్కర్‌రెడ్డి , నాయకులు , కార్యకర్తలు తదితరులున్నారు.

స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన ఎన్నికల అబ్జర్వర్

మద్నూర్, మే 4: జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అబ్జర్వర్ శనివారం మండల కేంద్రంలో గోపాల్ జీ తివారీ (ఐఎఎస్) ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను తనిఖీ చేశారు. ఈవీఎం యంత్రాలు, భద్రపరిచిన తీరు తదితర విషయాలను అధికారి శ్రీనివాస్ రెడ్డిని అడిగితెలుసుకున్నారు. పోటీ చేస్తున్న సభ్యుల డేటా ఎంట్రీ, సీల్ చేయడం కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ అధికారిశ్రీనివాస్ రెడ్డి, అధికారులు ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం



హన్మాన్ చాలిసా పారాయణం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కామారెడ్డి టౌన్, మే 4: హిందూవాహిని ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణ్ వార్షికోత్సవ సమ్మేళనంను శనివారం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూవాహిని రాష్ట్ర అధ్య క్షుడు ఉప్పల రాజన్న, సామాజిక సామరస్యత తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు అప్పాల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువులు ప్రతి ఒక్కరూ హనుమంతుని గుణ గణాలను మన స్సులో నింపుకుని శ్రీరాముడు చూపించనటువంటి బాటలో ప్రతి ఒక్క రూ నడవాలని అన్నారు. నేటి సమాజంలో విచ్ఛిన్నమైనటువంటి కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సి నటువంటి బాధ్యత మనదేనని తెలిపారు. యువ కులు చెడు వ్యసనాల వైపు కాకుండా మన పురణా లను గ్రంథాల ను, రామాయణ మహాభారత భగవద్గీతలను అధ్యయనం చేయాలని సూచించారు. రామాయణం మన జీవితానికి మార్గద ర్శకంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హిందువాహిని జిల్లా అధ్యక్షుడు సాయికిరణ్, నగర అధ్యక్షుడు తరుణ హనుమాన్ చాలీ సా, పారాయణప్రముఖ్ జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జర్నలిస్టుకాలనీలో భక్తహన్మాన్ ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం హన్మాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. కాలనీవాసులు ప్రత్యేక పూజలు హన్మాన్ చాలీసా పారాయణం పఠించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల శివరాజ్‌కుమార్, అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ఎర్ర భూమయ్య, నర్సయ్య, శంకర్, ఎల్‌టి.కుమార్, సాయన్న, గణపతి, జీవన్, మురళీ, పోశెట్టి, సాయినాథ్, సతీష్, బాజన్న, తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టాలపై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య

నిజామాబాద్ లీగల్, మే 4: రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన నూతన చట్టాలపై అవగాహన సదస్సులో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య పోలీసులకు, కోర్టు సిబ్బందికి శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నూతన చట్టాల అమలుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత్, భారతీయ నాగరిక సురక్ష, భారతీయ సాక్ష అదినియం జూలై నుండి ఈ చట్టాలు అమల్లోకి వస్తున్నాయని వీటి గురించి క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజ్, బంటు వసంత్, రాజారెడ్డి, బూసారపు రాజేష్‌గౌడ్, సమ్మయ్య, ఉమ్మడి జిల్లా డివిజన్‌లోని పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడి.. కేసు నమోదు



పంచాయతీ కార్యదర్శిపై దాడి చేస్తున్న దృశ్యం

ఎడపల్లి, మే 04: పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి మండలంలోని దుబ్బాతాండ గ్రామంలోని నేనావత్ దేవిసింగ్ తన ఇంటి దగ్గర ఉన్న డ్రైనేజి మధ్యలో మంచినీటి పైపుకు రంధ్రం చేసి స్వంతంగా ట్యాపు ఏర్పాటు చేసుకోవడంతో గ్రామంలోని మిగతా వారికి నీరు వెళ్లక పోవడంతో గ్రామస్థుల ఫిర్యాదు మేరకు దానిని డమ్మీ చేపించడానికి పంచాయతీ కార్యదర్శి ప్రయత్నించగా నేనావత్ దేవి సింగ్, అతనిభార్య నీల ఇద్దరు కలిసి చేతులతో, కర్రలతో పంచాయితీ కార్యదర్శి సాయి కుమార్ యాదవ్‌పై దాడి చేశారని పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మోదీ పాలనలో అన్నీ ప్రైవేటుమయం

● మాజీఎమ్మెల్సీ రాములునాయక్

ఆర్మూర్‌రూరల్, మే4: దేశంలో నరేంద్రమోదీ పాలనలో ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటుపరం చేస్తున్నారని మాజీఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. శనివారం ఆర్మూర్ పట్టణంలో పీవీఆర్ భవన్‌లో నియోజవర్గ ఇన్‌చార్జీ వినయ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ సారి నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తే చైనా, ఉత్తరప్రదేశ్ తరహాలో ఇండియా తయారవుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని, మిగత హామీలను ఎన్నికల తర్వాత అమలయ్యేలా చూస్తామన్నారు. బీజేపీకి ఓటు వేసి మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సాయిబాబాగౌడ్, సంజయ్‌సింగ్‌బబ్లు, పవన్, అయ్యప్ప శ్రీనివాస్, మారుతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొందిన ఎలక్ట్రిషియన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

పెద్దబజార్, మే 4: ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొందిన ఎలక్ట్రిషియన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎలక్ట్రికల్ వైర్‌మెన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంత్‌రావు అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం ద్వారా లైసెన్సు పొందిన ఎలక్ట్రిషియన్స్‌ను మాత్రమే ప్రజలు తమ గృహ, వ్యాపారా సముదాయాల కోసం ఎలక్ట్రిషియన్ వైరింగ్, వివిధ పనులు నిమిత్తం గుర్తించి తమను వాడుకోవాలన్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలలో పనిచేస్తు జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నడ్కుడలో హోమ్ ఓటింగ్

డొంకేశ్వర్,మే4: మం డలంలోని నడ్కుడ గ్రా మాల్లో శనివారం హో మ్ ఓటింగ్ నిర్వహిం చారు. గ్రామంలోని 101 ఏళ్ల వృద్ధురాలితో అధి కారులు ఓటు వేయిస్తు న్నారు. ప్రత్యేకంగా ని య మించిన ఎన్నికల సిబ్బంది 85 ఏళ్లు పైబడిన వృద్ధులతో పాటు ఫిజికల్ సమస్యతో ఉన్న వారి ఇళ్ళ వద్దకు వెళ్ళి ఓటింగ్ నిర్వహించారు. మండల వ్యాప్తంగా 63ఓటర్లు ఉన్నారని వారిని ఓటు హక్కు వినియోగించుకునేలా అధి కారులు పరిశీలించారు.



ఓటుహక్కును వినియోగిస్తున్న దృశ్యం

ANNEXURE -2

This may be published in Newspaper and TV from the day following the last date for withdrawal of candidate and upto two days before the date of poll

Format C-1

(For Candidate to publish in newspaper, TV)

Declaration about criminal Cases

(*As per the judgment dated 25th September,2018,of Hon'ble Supreme Court in WP (Civil)No.536 of 2011(Public Interest Foundation &Ors.Vs Union of India &Anr.)*

Name and Address of Candidate : **BheemraoBaswanthRaoPatil (B. B. Patil) H.No.1-10/1,BC Colony,Sirpur village, Dongli Mandal, District Kamareddy, Telangana-503309**

Name of Political Party : **BharatiyaJanata Party**

*Name of Constituency : **5-ZAHEERABAD**

I **BheemraoBaswanthRaoPatil**,a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Sections(s) of Acts Concerned and brief description of offence(s)
1	**JMFC COURT GURUGRAM HARIYANA**	**NACT/5714/2022**	**Pending**	**S. 138 R/W Section 141 & 142 of Negotiable Instrument act. Failed to pay the amounts due against the dishonored cheques.**
2	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7255/2014**	**Writ Petition 874/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961. Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
3	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7256/2014**	**Writ Petition 875/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
4	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7260/2014**	**Writ Petition 840/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
5	**Addl.Chief Judicial Magistrate No.2 Aurangabad**	**SCC/7261/2014**	**Writ Petition 464/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
6	**VII Judicial Magistrate F.C. Aurangabad.**	**SCC/7262/2014**	**Writ Petition 463/2019 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
7	**VII Judicial Magistrate F.C. Aurangabad.**	**SCC/7263/2014**	**Writ Petition 876/2019 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
8	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad.**	**SCC/7288/2014**	**Writ Petition 634/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
9	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7289/2014**	**Writ Petition 847/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
10	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7290/2014**	**Writ Petition 848/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
11	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7291/2014**	**Writ Petition 846/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
12	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7292/2014**	**Writ Petition 837/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
13	**Addl.Chief Judicial Magistrate No.5, Aurangabad**	**SCC/7293/2014**	**Writ Petition 845/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
14	**XV Judicial Magistrate First Class Aurangabad.**	**SCC/7343/2014**	**Writ Petition 843/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
15	**XV Judicial Magistrate First Class Aurangabad.**	**SCC/7344/2014**	**Writ Petition 873/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
16	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7345/2014 .**	**Writ Petition 842/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
17	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7346/2014**	**Writ Petition 841/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
18	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7347/2014**	**Writ Petition 877/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**
19	**XV Judicial Magistrate First Class Aurangabad**	**SCC/7348/2014**	**Writ Petition 844/2017 Writ Petition are filed in the High Court of Mumbai Bench at Aurangabad which is pending**	**Under Section 276CC of Income Tax Act 1961 Returns were not filed u/s 153A in time by the company for block period, of which he was the Director in past**

(B) Details about cases of conviction for criminal offences

Sl. no.	Name of Courtand date(s) of order(s)	Description of offence(s) and punishment imposed	**Maximum punishment imposed**
1	**SDJM PORAHAT CHAIBASA 05/09/2017**	**a) Failed to display notices showing abstract of act and rules (Breach of rule 22(b) b) Failed to rectify irregularities in the inspection reports and reports compliance (Breach of rule 26B(2) c) Failed to issue wages slip (Breach of rule 26(2) d) Failed to maintained register of muster rule in form V (Breach of rule 26(5) e) Failed to maintained the register of overtime inform IV (Breach of rule 25(2)**	**Fine Rs. 1,000/-**
2	**SDJM PORAHAT CHAIBASA 30/07/2013**	**Breach of rule rule 8 (1)(i), Breach of Rule 8(1)(ii), Breach of Rule 8(1)(iii), Breach of Rule 8(1)(iv), Breach of Rule 12(a), Breach of Rule 21 read with Sec. 25, Breach of Rule 5, Breach of Rule 3, Breach of Rule 4, Breach of Rule 19(3), Breach of Rule 5A**	**Fine Rs. 2,100/-**

- In the case of election to Council of States or election of Legislative Council by MLAs,mention the election concerned in place of constituency.

దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యం : బీబీ పాటిల్



తాడ్వాయిలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

తాడ్వాయి/సదాశివనగర్/లింగంపేట/రామారెడ్డి/నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డి మే 4: దేశాభివృద్ధి మోదీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. శనివారం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని తాడ్వాయి, సదాశివనగర్, లింగంపేట, రామారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్ కీ బార్ చార్‌సౌ బార్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ పదేళ్లలో మోదీ ప్రభుత్వం సహకారంతో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను అభివృద్ధి చేశానని, ఇంకా పెండింగ్ పనులను పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, జాతీయ రహదారుడు, రైల్వే లైన్, ఇంకా ఎన్నో రకాల అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. దేశాన్ని విశ్వ గురువుగా నిలిపిన మోదీ మరోసా ప్రధాని అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ పని చేస్తుందని అన్నారు. పేద అట్టడుగు వర్గాల ప్రజలకు బీజేపీ చేయూతనిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీలపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని, మోదీ గ్యారెంటీపై ప్రజల్లో ఆదరణ లభిస్తుందని తెలిపారు. ఈ నెల 13న జరిగే ఎంపీ ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించి జహీరాబాద్ సీటును మోదీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు.

సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

● ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

గాంధారి, మే 4: ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాలను గ్రామాలను అభివృద్ధి పరిచే బాధ్యత తమదేనని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని రాంపూర్ గడ్డ, పొతంగల్ కలాన్, కర్డం గడ్డలలో ఎమ్మెల్యే బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కర్డంగడ్డ తండాలో మహిళలతో మాట్లాడారు. గ్రామానికి రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌కు ఓటు వేయాలని సూచించారు.